క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

నిజాంసాగర్: మండలంలోని మాగి గ్రామ పంచాయతీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం సర్పంచ్ కమ్మరికత్త అంజయ్య భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గైని విఠల్, నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత ఉండొద్దు

ఎల్లారెడ్డిరూరల్: ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ నర్సింలు సూచించారు. శుక్రవారం నిర్వహించిన సొసైటీ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాలు పొందిన వారి నుంచి వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గోపి, ప్రకాష్, కార్యదర్శి విశ్వనాథం తదితరులు ఉన్నారు.

ఫసల్ బీమా పథకం అమలు చేయాలి



గాంధారి: కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ గోవర్ధన్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



రాజంపేట: తాడ్వాయి, ఆర్గొండ చిట్యాల, సంతాయిపేట గ్రామాల మీదుగా రూ. 2.55 కోట్లతో చేపడుతున్న ఆర్అండ్‌బీ రోడ్డు పనులను శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

పది నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



రామారెడ్డి: పదో తరగతి నుంచే విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ సూచించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం బాల్‌రాజ్ మాట్లాడుతూ వందశాతం ఫలితాలను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ ప్రసాద్, హెచ్ఎం లింగపురం బాల్‌రాజు, ఉపాధ్యాయులు మురళిగౌడ్ పాల్గొన్నారు.

యూరియా అధికంగా వాడితే అనర్థం



గాంధారి: యూరియా అధికంగా వాడకూడదని ఎల్లారెడ్డి ఏడీఏ రత్న, ఏవో నరేష్ రైతులకు సూచించారు. మండలంలో నేరల్, చద్మల్ గ్రామాల్లో సాగు చేసిన వరి, మొక్క జొన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.
పిట్లం: మండలంలోని బుర్నాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి కిషన్ జొన్న పంటను పరిశీలించారు. బంక కారు తెగులు, పేను బంక పురుగు నివారణకు అవసరమైన మందులు వాడాలని సూచించారు. ఏఈఓ సురేష్, రైతులు కాంత్‌రెడ్డి, పండరీ, సాయిలు, లక్ష్మయ్య, జంగం పండరీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బీబీపేట: మరమ్మతు పనుల కారణంగా శనివారం బీబీపేట, రాంరెడ్డిపల్లి, యాడారం, శివారు రాంరెడ్డిపల్లి, తుజాల్‌పూర్, మల్కాపూర్, శేరిబీబీపేట గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారి దివ్య గాయత్రి తెలిపారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపు

తాడ్వాయి: మండలంలోని సోమారం గ్రామంలో శుక్రవారం కామారెడ్డికి చెందిన ఎస్ఆర్‌కె డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల, పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. సర్పంచ్ చరణ్‌రెడ్డి, కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దత్తాత్రి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఒక్కడు.. మూడు చోట్ల కొలువు

- బాన్సువాడ, మెదక్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు ఒకరే టీపీవో
- ఐదేళ్ల నుంచి ఇదే తంతు
- ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు



బాన్సువాడ టౌన్: మూడు మున్సిపాలిటీలకు కలిసి ఐదేళ్లుగా ఒకరే టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీవో) ఉన్నారు. దీంతో ఆయన బాన్సువాడలో రెండు రోజులు, మెదక్‌లో మూడు రోజులు, నర్సాపూర్ మున్సిపాలిటీలో ఒక రోజు విధులు నిర్వర్తిస్తున్నారు. వారంలో రెండు రోజులే ఆయన అందుబాటులో ఉండడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి పూర్తి స్థాయి అధికారి లేకపోవడంతో పాలన గాడి తప్పుతోంది. మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడి ఐదేళ్లు అయినా రెగ్యులర్ టౌన్ ప్లానింగ్ అధికారిని నియమించక పోవడం శోచనీయం. పట్టణ ప్రణాళిక విభాగంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీవో), టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్), టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ (టీపీబీవో), సర్వేయర్, చైన్‌మెన్ ఉండాలి. అయితే బాన్సువాడ మున్సిపాలిటీలో టీపీవో మాత్రమే ఉన్నారు. మిగతా పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి. భవన నిర్మాణానికి అనుమతి మంజూరయ్యాక నిర్మాణదారులు ముగ్గు పోస్తున్నట్లు మున్సిపాలిటీకి లేఖ ఇవ్వాలి. దాని ఆధారంగా సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి నమూనాలో పేర్కొన్నట్లు ముగ్గు పోయించాలి. ఇలా చేయడంతో ప్రాథమిక దశలోనే ఉల్లంఘనలను నియంత్రించ డానికి ఆస్కారం ఉంటుంది. ఈ ప్రక్రియ ఎక్కడా అమలు కావడం లేదు. నిర్మాణం పూర్తయ్యాక యజమాని స్వాధీనం చేసుకోవడానికి అనుమతించాలని దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు పరిశీలించి స్వాధీన పత్రం ఇస్తారు. వ్యత్యాసాలుంటే మార్పులు చేయాల్సి ఉంటుంది. అయితే అవేవీ పరిశీలించేందుకు సిబ్బంది కొరత పట్టి పీడిస్తోంది.

> **పోస్టులు భర్తీ చేయాలని కోరాం**
>
> ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. టీపీఎస్, టీపీబీవో పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల ఇబ్బందులు ఉన్నాయి. నిబంధనల మేరకు భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సకాలంలో అనుమతులు ఇస్తున్నాం.
>
> –రమేష్, మున్సిపల్ కమిషనర్, బాన్సువాడ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి



బీబీపేటలో మాట్లాడుతున్న న్యాయవాదులు

లింగంపేట: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి హారిక సూచించారు. శుక్రవారం లింగంపేట కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలన్నారు. అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. బాగా చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు వస్తుందన్నారు. అనంతరం జడ్జి హారిక, సర్పంచ్ బొల్లు లావణ్యను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నామా శ్రీకాంత్, లాయర్లు పండరి, సాయిప్రకాష్, సాయిబాబు, కస్తూర్బా ప్రిన్సిపాల్ వాసంతి తదితరులు పాల్గొన్నారు.
బీబీపేట: మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని న్యాయవాదులు లత, ప్రేమలత పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బీబీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.
నాగిరెడ్డిపేట: మహిళల కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మండలంలోని జప్తిజన్కంపల్లి సర్పంచ్ సాయిలు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో రఘు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, అంగన్‌వాడి టీచర్ సబిత పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



నస్రుల్లాబాద్(బీర్కూర్): పీఎంఎఫ్ఎంఈ పథకం బీర్కూర్‌కు చెందిన బేగం రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన పిండి గిర్ని, ఆయిల్ మిల్‌ను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మహిళా సంఘం ద్వారా తీసుకున్న ఋణాలతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూప, మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం



ఎల్లారెడ్డిరూరల్: మున్సిపాలిటి పరిధిలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథం తెలిపారు.
గాంధారి: మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విఠల్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నర్వలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

నిజాంసాగర్: మండలంలోని నర్వ పంచాయతీలోని గొల్లవాడలో సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ గొర్గంటి సంగమణి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోర్గంటి రాములు, రాజేశ్వర్‌గౌడ్, శిరిగిరి, గంగారాం, నవీన్‌గౌడ్, రాజు, మల్లయ్య, గణేశ్ పాల్గొన్నారు.
లింగంపేట: మండలంలోని కన్నాపూర్‌లో సర్పంచ్ గోవింద్‌నాయక్ సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దివిటి రమేష్, వెంకటి, లక్ష్మయ్య, భూమయ్య, గోపాల్, సంగమేశ్వర్, రాజలింగం పాల్గొన్నారు.
నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్‌లో సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీను సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఉపసర్పంచ్ ఆనంద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

కోతులను తరలించే ప్రణాళిక ఏదీ?



బాధితులను పరామర్శిస్తున్న మోహన్‌రెడ్డి

రామారెడ్డి: కోతులను అడవిలోకి తరలించేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించారో ప్రజలకు చెప్పాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వారం కిందట రామారెడ్డిలో కోతుల దాడిలో మృతి నర్సవ్వ కుటుంబాన్ని శుక్రవారం పోసానిపేట సర్పంచ్ మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కోతుల కోసం ఏర్పాటు చేశామని చెబుతున్న ఆహారశాలలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫుడ్ మేళా.. భళా



ఫుడ్ మేళాను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మెప్మా సిబ్బంది

ఎల్లారెడ్డిరూరల్: మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం మెప్మా కార్యాలయంలో ఫుడ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా చిరుధాన్యాలతో తయారు చేసిన ఫుడ్ మేళా నిర్వహించారు. చిరుధాన్యాల వంటకాలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మెప్మా సిబ్బంది అమృత, రేఖ, పార్వతి తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

■ **నేటి నుంచి శ్రీసిద్ధరామేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వరాస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ తెలిపారు. శనివారం గణపతిపూజ, అంకురార్పణ, 13న కల్యాణం, రథోత్సవం, 14న అవబృహత స్నానం, చక్కర తీర్థం, 15న నాకబలి, క్షేత్రపాలకబలి, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్వామివారి కల్యాణోత్సానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

సంతోషిమాత హారతి కార్యక్రమం..

భిక్కనూరులోని శ్రీనగరేశ్వర సంతోషిమాత హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లలితాదేవి సహస్రపారాయణం కార్యక్రమం చేపట్టారు.

■ **ఘనంగా సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం**



నిజాంసాగర్: మండలంలోని గిర్నితండాలో సేవాలాల్ ఆలయ వార్షికోత్సవాన్ని గిరిజనులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడావత్ అనిత, నాయకులు రెడ్యా నాయక్, కిషన్ దశరథ్, అంబర్‌సింగ్, సుదార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

■ **ఆంజనేయస్వామి ఉత్సవాలు..**

రాజంపేట: మండలంలోని గుడితండాలో జరుగుతున్న ఆంజనేయ స్వామి ఉత్సవాల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వడ్డెపల్లి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవిదాస్, ఉప సర్పంచ్ దేవిసింగ్, శివకుమార్, బాబుసింగ్ పాల్గొన్నారు.

■ **వనదుర్గాదేవి ఉత్సవాలు..**



రాజంపేట: వన దుర్గాదేవి (పెద్దమ్మ) దయ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జాజాల సురేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్గొండలో జరగుతున్న ఉత్సవాల్లో ఎమ్మెల్యేతో పాటు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ పెద్దిరాజుల కల్యాణం నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, ఎంపీటీసీ సాగర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జంగిటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

■ **గోపాల కాలువలు..**

నిజాంసాగర్: మండలంలోని మల్లూర్ గ్రామంలో పాండురంగ విఠలేశ్వర సప్తహ గోపాల కాలువలు



వైభవంగా నిర్వహించారు. మంజీరా నది నుంచి మహిళలు కలశాలతో నీటిని తెచ్చి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు.

■ **ఘనంగా ఓంకారేశ్వర ఆలయ వార్షికోత్సవం**



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గోపూజ, హోమం, అ భిషేకాలు నిర్వహించారు. శ్రీ సిద్ధగిరి సదాశివ మహంత్ శివచార్య స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కపిల ప్రభాకర్, మాదంశెట్టి ఆంజనేయులు, పట్నం శెట్టి శ్రీనివాస్, గంజి సంగమేశ్, ఇంద్ర శేఖర్, చంద్రం, సంగమేశ్వర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ **సరస్వతి ఆలయంలో పూజలు**

కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ శివారులో కొలువు దీరిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఫల పంచామృతంతో అభిషేకం చేశారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల అర్హుల జాబితా విడుదల

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. 1,456 మంది దరఖాస్తు చేయగా ఇందులో 534 మందిని అర్హులుగా గుర్తించినట్లు వెల్లడించారు. అభ్యంతరాలుంటే తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రంలో తగిన ఆధారాలతో 12వ తేదీలగా తెలియజేయాలని సూచించారు.

మొక్కలను సంరక్షించాలి



నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బాన్సువాడ రూరల్: హరితహారం కార్యక్రమం కోసం సిద్ధం చేస్తున్న నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని జక్కల్‌దాని తండాలో నర్సరీని పరిశీలించారు. రోజూ మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ నీరజావెంకట్రాం రెడ్డి, ఏపీవో మల్లేష్, టీఏ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి పండరి తదితరులు ఉన్నారు.
నాగిరెడ్డిపేట: మండలంలోని జప్తిజాన్కంపల్లిలో ఉన్న నర్సరీని ఎంపీడీవో రఘు సర్పంచ్ సాయిలుతో కలిసి ఆయన మొక్కలకు నీళ్లు పోశారు. నర్సరీలో గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కు సూచించారు.
నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం బస్వాపూర్‌లో వాటరింగ్ డే సందర్భంగా సర్పంచ్ రవీ పటేల్, ఎంపీడీవో నరేష్ హరితహారం కింద రోడ్ల వెంట నాటిన మొక్కలకు నీళ్లు పట్టారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

యాత్రకు తరలిరండి



కామారెడ్డి టౌన్: సీపీఎం ఆధ్వర్యంలో 17 నుంచి 29 వరకు నిర్వహించనున్న జన చైతన యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటిగౌడ్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక సీపీఎం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 24న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మోతీరాం నాయక్, రవీందర్, సురేష్, అజయ్, యాదగిరి పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి



దీక్షలో పాల్గొన్న కిసాన్ మోర్చా నాయకులు

కామారెడ్డి టౌన్: రైతులకు తక్షణమే రూ. లక్ష వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అన్నారపు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మానిఫెస్టో మేరకు సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చెయాలని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా, బీజేపీ నాయకులు నంది వేణు, ఉప్పు లక్ష్మీపతి పాల్గొన్నారు.

సైబర్ మోసాలతో జాగ్రత్త



పెద్దకొడప్‌గల్: సైబర్ మోసాలకు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఎస్సై కోనారెడ్డి తెలిపారు. మండలంలోని బేగంపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివారం, హెడ్ కానిస్టేబుల్ సంతోష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



సావిత్రిబాయి విగ్రహం వద్ద బీసీ సంఘం నేతలు

కామారెడ్డి అర్బన్: దేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె బడుగు, బలహీనవర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిష్టయ్య, లెఫ్టినెంట్ రామస్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ పి.రాజేశ్వర్ సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు.
మాచారెడ్డి: విత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఐకేపీ సిబ్బంది, గ్రామ పంచాయతీ వర్కర్లను శుక్రవారం సర్పంచ్ ఆశం భాగ్యమ్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

కేటీఆర్ సభకు తరలిరావాలి

పిట్లం: మండల కేంద్రంలోని 13న నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారం వేంకటరాంరెడ్డి కోరారు. బొగ్గుల కుంట తండాలో సమావేశం నిర్వహించారు.

హెల్త్ కార్డు వివరాల నమోదు

కామారెడ్డి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు నమోదు కేంద్రాన్ని శుక్రవారం లింగాపూర్‌లో ఏర్పాటు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులని అధికారులు తెలిపారు. 80 ఏళ్లలోపు ఉన్న వారు వివరాలు నమోదు చేయించుకోవాలని కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, రాజేందర్, జైపాల్ తదితరులు తెలిపారు.

ప్రహరీగోడ నిర్మాణ పనులు ప్రారంభం

బాన్సువాడ రూరల్: మండలంలోని ఇబ్రాహింపేట్ గ్రామంలో స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వసీయొద్దీన్, పండరి, సాయిలు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకులను వినియోగించాలి

బాన్సువాడ రూరల్: మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన సరుకులను వినియోగించాలని ఎంపీపీ నీరజా వెంకట్రాం రెడ్డి సూచించారు. ఆమె కొత్తాబాదిలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

ఎల్లారెడ్డి: మండలంలోని పలువురి పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేసినట్లు ఎంపీవో ప్రకాష్ శుక్రవారం తెలిపారు. సాతెలి పంచాయతీ కార్యదర్శి శంకరయ్యను అడివిలింగాలకు, అక్కడున్న కార్యదర్శి హన్మాండ్లు తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్‌కు బదిలీ అయినట్లు ఆయన వెల్లడించారు.

విధులను బహిష్కరించిన లాయర్లు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నామ శ్రీకాంత్ తెలిపారు. నిజామాబాద్‌లో ఇద్దరు న్యాయవాదులపై జరిగిన దాడులకు నిరసనగా విధులను బహిష్కరించారన్నారు. న్యాయవాదులు పండరి, సతీష్, శ్రీనివాస్, సాయిప్రకాష్, సాయిబాబా పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి



మాట్లాడుతున బీఆర్ఎస్ నాయకుడు మహేందర్ రెడ్డి

తాడ్వాయి: పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మద్ది మహేందర్ రెడ్డి అన్నారు. తాడ్వాయిలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యలు తన దృష్టికి తెస్తే ఎమ్మెల్యే సురేందర్‌తో చర్చించి పరిష్కరిస్తానన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, ఎంపీపీ రవి, సింగల్ విండో చైర్మన్ కపిల్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంజీవులు పాల్గొన్నారు.